క్లుప్తంగా

నేటి నుంచి సదరం స్లాట్ బుకింగ్

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): శారీరక వికలత్వం నిర్ధారణ పరీక్షల కోసం ఈ నెల 4 నుంచి మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని డీఆర్‌డీఓ యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుకింగ్ తేదీ ప్రకారం సందరం క్యాంపునకు హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాలకు డీఆర్‌డీఓ కార్యాలయంలోని పింఛన్ సెక్షన్‌లో సంప్రదించాలన్నారు.

6న విద్యార్థి జేఏసీ సమావేశం

జడ్చర్ల టౌన్: కల్వకుర్తి పట్టణంలో ఉమ్మడి జిల్లా విద్యార్థి జేఏసీ సమావేశం ఈ నెల 6న నిర్వహించనున్నట్లు చైర్మన్ దానంహరిబాబు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యమకారులకు ఏమాత్రం గౌరవం లేకుండా పోయిందన్నారు. భవిష్యత్ కార్యాచరణపై సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

మిడ్జిల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేసిన పాఠ్యపుస్తకాలను గురువారం కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య పంపిణీ చేశారు. అధ్యాపకులు చరణ్, సుగ్నేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం నిధి సేకరణ

జడ్చర్ల టౌన్: వర్షాల కారణంగా నష్టపోయిన వరంగల్ ఉమ్మడి జిల్లా వాసులను ఆదుకునేందుకు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం పట్టణంలో నిధి సేకరణ చేపట్టినట్లు సీపీఎం మండల కార్యదర్శి జగన్ తెలియజేశారు. అన్ని విధాలుగా నష్టపోయిన సర్వస్వం కోల్పోయిన ప్రజానీకాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రూ.4,871 నిధి సేకరణ చేసి జిల్లా పార్టీకి అప్పగించినట్లు తెలియజేశారు.

పీయూలో వీడ్కోలు సమావేశం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: పాలమూరు యూనివర్సిటీలో తెలుగు, ఎకనామిక్స్ డిపార్ట్‌మెంట్ల ఆధ్వర్యంలో సీనియర్ విద్యార్థులకు, జూనియర్ విద్యార్థులు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. రిజిస్ట్రార్ గిరిజ, వీసీ ఓఎస్‌డీ మధుసూదన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ కిషోర్, అధ్యాపకులు కృష్ణయ్య, రాఘవేందర్ పాల్గొన్నారు.

ఉర్సు ఏర్పాట్ల పరిశీలన

జడ్చర్ల టౌన్: కొశగుట్ట హజ్రత్ సయ్యద్ మొహబ్బత్ అలీషా సాహెబ్ ఖాద్రి దర్గాలో ఈ నెల 10, 11 తేదీల్లో నిర్వహించే ఉర్సు ఏర్పాట్లను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి పరిశీలించారు. దర్గా ప్రాంతంలో ముళ్లపొదలు, పిచ్చిమొక్కలను జేసీబీతో తొలగింపజేయించారు. దర్గా అభివృద్ధి కమిటీ సభ్యులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

జడ్చర్ల టౌన్: కావేరమ్మపేట 2వ వార్డులో హరితహారం పథకంలో భాగంగా ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమాన్ని చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి ప్రారంభించారు. కమిషనర్ మహమూద్‌షేక్, పాలాది సారిక, వార్డు కౌన్సిలర్ బుక్క మహేష్ పాల్గొన్నారు.

విధుల్లో ఆలసత్వం వద్దు

దేవరకద్ర రూరల్: విధుల్లో అలసత్వం వహించవద్దని అడిషనల్ కలెక్టర్ యాదయ్య అన్నారు. గురువారం కౌకుంట్ల మండల కేంద్రంలోని ప్రకృతివనం, నర్సరీ, క్రీడా ప్రాంగణాలను పరిశీలించారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. డీఎఫ్‌ఓ సత్యనారయణ, డీపీఓ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ స్వప్న, ఎంపీటీసీ కిష్టన్న తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేందర్

పాలమూరు: బీజేపీ గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సురేందర్ నాయక్‌ను నియామిస్తూ గురువారం జిల్లా అధ్యక్షుడు గోవింద్ నాయక్ పార్టీ కార్యాలయంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ప్రధాన కార్యదర్శి సురేందర్‌నాయక్ మాట్లాడారు. రాబోయే రోజుల్లో గిరిజన మోర్చాను మరింత బలపర్చడానికి పని చేస్తానని అన్నారు.

పాఠశాలలో వైద్య శిబిరం

అడ్డాకుల: ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులను సులువుగా నయం చేసే అవకాశం ఉందని ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని పొన్నకల్ జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో గురువారం ఆయుష్ శాఖ ద్వారా వర్షాకాలం వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆయుర్వేద వైద్యురాలు లావణ్య విద్యార్థులను పరీక్షించి అవసరమైన వారికి మందులు అందజేశారు. అదేవిధంగా ఆయుష్ కరదీపికలను పంపిణీ చేశారు. హెచ్‌ఎం ఫయాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మిడ్జిల్‌లో పాలాభిషేకం నిర్వహిస్తున్న నాయకులు



అడ్డాకులలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



రాజాపూర్ మండల కేంద్రంలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



కోడూర్‌లో..



మూసాపేట మండలం అచ్చాయపల్లిలో సీఎం కేసీఆర్‌కు పాలాభిషేకం చేస్తున్న నాయకులు



నవాబుపేటలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పార్టీ శ్రేణులు

సీఎం కేసీఆర్ రైతుల పంటరుణ మాఫీ ప్రకటించడంతో మహబూబ్‌నగర్, దేవరకద్ర, జడ్చర్ల నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో రైతులు, బీఆర్‌ఎస్ నాయకులు గురువారం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. హర్షం వ్యక్తం చేశారు. – 'సాక్షి' నెట్‌వర్క్

రైతు రుణమాఫీ కాంగ్రెస్ విజయం



పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

హన్వాడ: ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ సాధించిన విజయమని కాంగ్రెస్ మండల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పలుమార్లు ప్రశ్నించడం, నిరసనలు వ్యక్తం చేయడం కారణంగా ప్రభుత్వం దిగివచ్చి రైతుల రుణాలు మాఫీపై ప్రకటనలు చేసినట్లు వెల్లడించారు. మైనార్టీ సెల్ అధ్యక్షుడు షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

గండేడ్: మండల పరిధిలోని పగిడ్యాల్, బల్సూర్‌గొండ, జానంపల్లి గ్రామాల్లో గురువారం ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు స్థానిక యువతకు ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అవగాహన కల్పించారు. త్వరలో జరగనున్న ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అవగాహన నిమిత్తం ఈ కార్యక్రమం నిర్వహించినట్లు రెవెన్యూ అధికారుల బృందం తెలియజేశారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, స్థానిక యువత, తదితరులు పాల్గొన్నారు.



ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు

విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి



హన్వాడ ఎమ్మార్సీలో సూచనలు ఇస్తున్న ఎంఈఓ రాజునాయక్

హన్వాడ: విద్యార్థుల్లో దాగిఉన్న సామర్థ్యాలను గుర్తించి దానికి అనుగుణంగా వారిని ప్రోత్సహిస్తే వారికి నచ్చిన రంగాల్లో అభివృద్ధి సాధిస్తారని, ఇందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని మండల విద్యాధికారి రాజునాయక్ పేర్కొన్నారు. రెండు రోజులుగా స్థానిక ఎమ్మార్సీలో ఉపాధ్యాయులకు జరుగుతున్న ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. కార్యక్రమంలో ఎంఈఓ రాజునాయక్ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడారు. ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణపై ఉపాధ్యాయులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

మహాధర్నా కరపత్రాలు విడుదల

మహబూబ్‌నగర్ రూరల్: గురుకుల టీచర్లకు జీఓ–2018కు అనుగుణంగా గ్రీవెన్స్ పరిష్కారం, బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రవికుమార్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు సృజన అన్నారు. టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో దశల వారీగా పోరాటంలో భాగంగా 5న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహించనున్నామని చెప్పారు. గురువారం మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామ సమీపంలోని ఎస్టీ గురుకుల ఆశ్రమ పాఠశాలలో మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న టీఎస్ యూటీఎఫ్ ప్రతినిధులు, ఉపాధ్యాయులు

తొలిమెట్టు కార్యక్రమం కొనసాగించాలి



నవాబుపేటలో మాట్లాడుతున్న ఎంఈఓ

నవాబుపేట: విద్యార్థులకు సులువుగా విద్యను బోధించే సరికొత్త తొలిమెట్టు కార్యక్రమం మలిదశపై గురువారం మండల కేంద్రంలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారి రాజునాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సులువైన పద్ధతిని మలిదశలో బోధించే విధానంపై ప్రభుత్వం కొన్ని మెలకువలు వివరించిందని, దాన్ని పాటించి బోధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు దశరథం, రహనబేగం, వెంకటేశ్వరమ్మ, సీఆర్పీ జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్‌డ్రైవ్‌లో జైలుశిక్ష

అడ్డాకుల: మూసాపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం మత్తులో వాహనాన్ని నడుపుతూ డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వ్యక్తికి కోర్టు జైలుశిక్ష, జరిమానా విధించినట్లు ఎస్‌ఐ కె.శ్రీనివాసులు తెలిపారు. అడ్డాకులకు చెందిన వ్యక్తి ఇటీవల తమకు డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడగా.. గురువారం జిల్లా కేంద్రంలోని కోర్టులో నిందితుడిని హాజరుపర్చినట్లు చెప్పారు. అతనికి ఒక రోజు జైలుశిక్ష, రూ.2 వేల జరిమానా కోర్టు విధించినట్లు చెప్పారు.

కొనసాగుతున్న సమ్మె

కోయిల్‌కొండ: మండల కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె గురువారంతో 29వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ మండల అధ్యక్షుడు శ్రీనునాయక్ మాట్లాడారు. పంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై కేసు నమోదు

జడ్చర్ల: ఒకరికి విక్రయించిన ప్లాటును అనంతరం మరొకరికి విక్రయించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులపై గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేశ్‌బాబు తెలిపారు. సీఐ కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. సర్వే నంబర్ 357, 375లోని ప్లాట్లను పాతబజార్‌కు చెందిన సత్యనారాయణ, తదితరులు 2002 సంవత్సరంలో కొనుగోలు చేశారు. అనంతరం ఆయా ప్లాట్లను శ్రీనివాస్‌రావు, ప్రతాప్, డీవీ రంగారావు అనే వ్యక్తులు మోసపూరితంగా తిరిగి ఎస్.యాదగిరి అనే వ్యక్తికి డబుల్ రిజిస్ట్రేషన్ చేశారు. దీంతో బాధితుల ఫిర్యాదు మేరకు ముగ్గురిపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బ్లాస్టింగ్‌తో విరిగిన స్తంభాలు



బ్లాస్టింగ్ చేయడంతో రాళ్లు తగిలి విరిగిన విద్యుత్ స్తంభం

జడ్చర్ల: మండల పరిధిలోని నెక్కొండ గ్రామ సమీపంలోని గుట్టలపై క్రషర్ నిర్వాహకులు బుధవారం సాయంత్రం బ్లాస్టింగ్ చేయడంతో పెద్ద ఎత్తున రాళ్లు సుదూరంలో ఎగిరిపడ్డాయి. బ్లాస్టింగ్ చేసిన సందర్భంలో అతివేగంగా వచ్చిన రాళ్లు సమీప విద్యుత్ స్తంభాలను ఢీకొట్టడంతో అవి విరిగిపోయాయి. అంతేకాకుండా సమీప పంట పొలాల్లో రాళ్లు ఎగిరి వచ్చిపడ్డాయి. కొందరి వరినారు మళ్లలో రాళ్లు పడటంతో నష్టం వాటిల్లిందని రైతులు తెలియజేశారు. ఎస్పీకి ఫిర్యాదు చేస్తామని సమీప బాధిత రైతులు తెలియజేశారు.

నిత్యావసరాల పంపిణీ



నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న సభ్యులు

స్టేషన్ మహబూబ్‌నగర్: లయన్స్ క్లబ్ ఆఫ్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో గురువారం అప్పన్నపల్లిలోని అనాథ శరణాలయంలో క్లబ్ సభ్యుడు బుచ్చిబాబు నిత్యావసరాలు పంపిణీ చేశారు. శ్రీహరి, గోవర్ధన్, మృత్యుంజయ, అశోక్‌కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌కు అదనపు బాధ్యతలు

జడ్చర్ల: జడ్చర్ల తహసీల్దార్ లక్ష్మినారాయణ వికారాబాద్ జిల్లాకు బదిలీ కావడంతో డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వరీకి తహసీల్దార్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం బదిలీ అయిన తహసీల్దార్ లక్ష్మినారాయణ ఇన్‌చార్జ్ తహసీల్దార్ వెంకటేశ్వరీకి బాధ్యతలు అప్పగించారు. దీంతో పూర్తి స్థాయి తహసీల్దార్ వచ్చే వరకు ఆమె తహసీల్దార్‌గా కొనసాగనున్నారు.

జాయింట్ కలెక్టర్‌కు సన్మానం..

దేవరకద్ర: మండలంలోని పంచాయతీ కార్యదర్శుల పనితీరుపై పర్యవేక్షణ చేయడానికి గురువారం మొదటి సారిగా వచ్చిన జాయింట్ కలెక్టర్ యాదయ్యను మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఆయనతో డీపీఓ వెంకటేశ్వర్లు, ఇతర అధికారులను శాలువాలతో సన్మానించారు. ఎంపీపీ రమాదేవి, దొబ్బలి ఆంజనేయులు, శ్రీకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురికి గాయాలు

మిడ్జిల్: మండల కేంద్రంలో గురువారం జడ్చర్ల– కల్వకుర్తి ప్రధాన రహదారిపై కారు– బైక్ ఢీకొన్న సంఘటనలో మిడ్జిల్‌కు చెందిన రాఘవేందర్‌కు, అచ్చంపేటకు చెందిన బాల్‌రామ్‌నాయక్, హర్షకు గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. కల్వకుర్తి నుంచి జడ్చర్ల వైపు మోటార్ సైకిల్‌పై వెళ్తున్న అచ్చంపేట్‌కు చెందిన బాల్‌రామ్‌నాయక్, మిడ్జిల్ నుంచి కల్వకుర్తి వైపు కారులో వెళ్తున్న రాఘవేందర్ కారు స్టేజీ వద్ద ఢీకొట్టడంతో ఈ సంఘటన జరిగినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం జడ్చర్ల ఆస్పత్రికి తరలించారు. సంఘటనపై ఇరువురి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ రామ్‌లాల్‌నాయక్ తెలిపారు.

తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన

మహబూబ్‌నగర్ రూరల్: తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని కలెక్టర్ రవినాయక్ సూచించారు. గురువారం కలెక్టరేట్‌లో తల్లిపాల వారోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. పుట్టిన ఒక గంటలోపు శిశువుకు ముర్రుపాలు తాగించాలని, తద్వారా చిన్నారుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. జిల్లాలోని ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఇన్‌చార్జ్ డీడబ్ల్యూఓ జ్యోతి, బీసీ సంక్షేమశాఖ అధికారి ఇందిర, స్త్రీ, శిశు సంక్షేమశాఖ కార్యాలయ సూపరింటెండెంట్ అరుంధతి, నరేందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్: పుట్టిన బిడ్డకు తల్లి పాలు తాగించడంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సావిత్రి అన్నారు. గురువారం మండల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లి పాలతో కలిగే ఉపయోగాలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ మంగమ్మ, మైమూద, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.



తల్లిపాల వారోత్సవాల వాల్‌పోస్టర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్ రవినాయక్

తల్లిపాల వారోత్సవాలు

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు నక్కలబండ తండాలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు.

రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్

భూత్పూర్: రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ అని, రైతుల సంక్షేమం కోసం, దేశం గర్వించేలా పథకాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. రైతులకు రుణమాఫీ సందర్భంగా గురువారం భూత్పూర్ పట్టణంలో జెడ్పీ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డితో కలిసి ర్యాలీ అనంతరం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.

అమ్మ ఒడి వాహనాలు ప్రారంభం

దేవరకద్ర, సీసీ కుంట మండలాలకు కొత్తగా మంజూరైన 102 అమ్మ ఒడి వాహనాలను జెండా ఊపి ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ నరేష్ గౌడ్, మత్స్యసహకార సంఘం జిల్లా అధ్యక్షుడు మనిమోని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన ఆల



భూత్పూర్‌లో అమ్మఒడి వాహనాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

దేవరకద్ర: రైతులకు రూ.లక్ష వరకు రుణమాఫీ చేసి దాని కోసం రూ.19 వేల కోట్లను కేటాయించడంతో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి జిల్లా మంత్రులు నిరంజన్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్‌లతో కలిసి గురువారం సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శాసన సభ సమావేశాల ప్రారంభం సందర్భంగా సీఎం కార్యాలయంలో కేసీఆర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

చిన్నపిల్లలు పరిశుభ్రత పాటించాలి



అడ్డాకులలో మాత్రలు వేస్తున్న ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్యా కిరణ్మయి

అడ్డాకుల: చిన్న పిల్లలు పరిశుభ్రత పాటించేలా తల్లిదండ్రులు చొరవ తీసుకోవాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సంధ్యాకిరణ్మయి సూచించారు. జాతీయ నులిపురుగు నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని అడ్డాకుల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేశారు. నాగార్జున్‌రెడ్డి, డాక్టర్ శరత్‌చంద్ర, జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మిడ్జిల్: జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా గురువారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మాత్రలు(అల్బెండజోల్) పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ సుదర్శన్ ప్రారంభించారు. ప్రతి విద్యార్థికి మాత్రలు వేయాలని సూచించారు. వైద్యాధికారిణి మనుప్రియా, ప్రధానోపాధ్యాయులు రవికుమార్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

భూత్పూర్: ప్రతి నిత్యం పరిశుభ్రంగా ఉంటే ఎలాంటి రోగాలు ధరిచేరవని, పరిశుభ్రంగా ఉండటానికి ప్రయత్నించాలని జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ సంధ్యకిరణ్మయి అన్నారు. గురువారం భూత్పూర్‌లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు నట్టల నివారణ మందులను వేశారు. నేషనల్ డీ వార్మింగ్ డే సందర్భంగా పట్టణంతో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో రెండేళ్ల పిల్లల నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను వేశారు. పిలలు చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, చేతి వేళ్లకు ఉన్న గోళ్లు తీసుకోవడంతో పాటు మల, మూత్ర విసర్జనకు వెళ్లివచ్చినప్పుడు చేతులను సబ్బుతో కడుక్కోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా.అబ్దుల్ రబ్, సిబ్బంది సుధాకర్, యాదమ్మ, శ్రీనివాస్, ప్రమోద్, లలిత, ఆశ వర్కర్లు, తదితరులు ఉన్నారు.

నులిపురుగు నివారణ మాత్రలు వేసుకోవాలి

నవాబుపేట: నులిపురుగు నివారణ మాత్రలు ప్రతి విద్యార్థికి అందేలా చూడాలని ఎంపీపీ అనంతయ్య సూచించారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో నులిపురుగు నివారణ కోసం మాత్రల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. మండల వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి, వైద్య స్బిబంది శకుంతల, శ్రీనివాస్, శరభలింగం తదతరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: తప్పనిసరిగా నులిపురుగు నివారణ మాత్రలు వేసుకోవాలని జెడ్పీవైస్‌చైర్మన్ కోడ్గల్ యాదయ్య పిలుపునిచ్చారు. గొల్లపల్లి జెడ్పీహైస్కూల్‌లో మాత్రలు పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

దేవరకద్ర: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో గురువారం విద్యార్థులకు నులిపురుగు నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు.

మాత్రలు తప్పనిసరిగా వేయించాలి

కోయిల్‌కొండ: ప్రభుత్వం అందిస్తున్న అల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా తీసుకోవాలని ఎంపీపీ శశికళ సూచించారు. గురువారం మండలంలోని పారుపల్లి ఉన్నత పాఠశాలలో నులిపురుగు నివారణ దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు మాత్రలు వేశారు. ఎంపీడీఓ జయరాములు, సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, భీంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమి పూజ

మిడ్జిల్: మండల పరిధిలోని ఈదులబావి తండాలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి గురువారం జెడ్పీటీసీ శశిరేఖ, ఎంపీపీ సుదర్శన్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో తండాలను పంచాయతీలుగా మార్చి సొంత భవనాలు నిర్మిస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని అన్నారు. సర్పంచ్ భాస్కర్, రమేష్‌నాయక్, శ్రీనివాస్‌రెడ్డి, పాండుయాదవ్ పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న నాయకులు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నాగలక్ష్మికి ఎఫ్‌టీఓను అందజేస్తున్న నాగార్జున్‌రెడ్డి

అడ్డాకుల: మండలంలోని చిన్నమునుగల్‌చెడ్‌కి చెందిన నర్సింహులు జాతీయ ఉపాధిహామీలో ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ గతేడాది అనారోగ్యానికి గురై మృతిచెందాడు. బాధిత కుటుంబానికి కేంద్ర ప్రభుత్వ రూరల్ డెవలప్‌మెంట్ ద్వారా రూ.2 లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన ఎఫ్‌టీఓను గురువారం మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో నర్సింహులు భార్య నాగలక్ష్మికి ఎంపీపీ నాగార్జున్‌రెడ్డి అందజేశారు. ఎంపీడీఓ మంజుల, వైస్ ఎంపీపీ రాచాల రాధిక, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

చిన్నచింతకుంటకు బిహార్ కూలీలు



గూడూర్‌లో వరి నారు వేస్తున్న బిహార్ కూలీలు

చిన్నచింతకుంట: పదిరోజుల కిందట వర్షాలు బాగా కురిసి చెక్‌డ్యాంలు నీటితో నిండాయి. దీంతో మండలంలోని వివిధ గ్రామాల్లో రైతులు వరి సాగును ముమ్మరం చేశారు. కూలీల కొరత ఏర్పడటంతో బీహార్ రాష్ట్రం నుంచి పురుషులు వరి నాట్లు వేసేందుకు వలస వచ్చారు. మండలంలోని గూడూర్, తిర్మలాపురం, అప్పంపల్లి తదితర గ్రామాల్లో బిహార్ కూలీలతో రైతులు నాట్లు వేయించుకుంటున్నారు. గురువారం గూడూర్‌లో అప్పంపల్లి సింగిల్‌విండో డైరెక్టర్ రాములు పొలంలో వరినారు వేశారు.